భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# ఏపీ ఫ్యూచర్ టెక్నాలజీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన




**భారత్ సమాచార్.నెట్, అమరావతి :** రాష్ట్రంలో BSNL 4జీ నెట్‌వర్క్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భవిష్యత్తు సాంకేతికతపై సంచలన ప్రకటనలు చేశారు. ప్రతి పదేళ్లకు కొత్త ఆవిష్కరణలు వస్తాయని పేర్కొన్నారు. 2010లో 4జీ, 2020లో 5జీ సేవలు వచ్చాయని, 2030లో 6జీ సేవలు వస్తాయని ఆయన అంచనా వేశారు.

దేశంలో ప్రధానమంత్రి క్వాంటమ్ మిషన్‌ను తీసుకొచ్చిన నేపథ్యంలో, దానిలో భాగంగా మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ జనవరిలో రాజధాని అమరావతికి రానుందని సీఎం ప్రకటించారు. భద్రత, రక్షణతో పాటు నేటి పరిస్థితుల్లో అత్యవసరమైన సైబర్ సెక్యూరిటీకి క్వాంటమ్ కంప్యూటర్ తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు.

అంతేకాకుండా, దేశం గ్రీన్ హైడ్రోజన్‌ను తీసుకువస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. భవిష్యత్తులో రియల్‌టైమ్ డేటా అవసరాల కోసం ఐవోటీలు (IoT) రానున్నాయని చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

**మరిన్ని కథనాలు :**

> కర్నూలులో మోదీ భారీ రోడ్ షో..!